క్లుప్తంగా

నేడు జక్కిదొనలో ఉప ముఖ్యమంత్రి పర్యటన


మాట్లాడుతున్న ఎంపీడీఓ సుధాకరరావు

వెదురుకుప్పం: మండలంలోని జక్కిదొన గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పర్యటిస్తున్నట్లు ఎంపీడీఓ సుధాకరరావు తెలిపారు. మంగళవారం జక్కిదొన గ్రామ సచివాలయంలో సిబ్బంది, గ్రామ వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న నేపథ్యంలో అర్హులందరికీ లబ్ధి చేకూర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. మంత్రి నారాయణస్వామి గ్రామాల్లో పర్యటిస్తూ గడప గడపకు వెళతారని, ప్రతి కుటుంబంలో ప్రభుత్వం నుంచి ఏ మేరకు లబ్ధి చేకూరింది ? అదేవిధంగా వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది రికార్డులతో పక్కాగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, సీనియర్ నాయకుడు ధనుంజయరెడ్డి, సర్పంచ్ కావేరి పాల్గొన్నారు.

12 వాహనాలు వేలం

నగరి: వివిధ కేసుల్లో పట్టుబడిన 12 వాహనాలకు మంగళవారం వేలంపాట నిర్వహించారు. అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సెబ్ ఆయిషాబేగం, సీఐ శ్రీనివాసంతి, ఏఎస్ఐ రవి సమక్షంలో జరిగిన ఈ వేలంపాటలో 12 వాహనాలకు గానూ జీఎస్టీతో కలిపి రూ.76,700 వచ్చినట్లు సీఐ తెలిపారు.

సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పాలసముద్రం : ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 104 వాహన వైద్యాధికారి మోహన్‌కృష్ణ తెలిపారు. మంగళవారం వెంగళరాజుకుప్పం గ్రామ సచివాలయ ఆవరణలో ఎంఎల్‌హెచ్‌ఓ సునీత, ఏఎన్‌ఎం గంగాగౌరి సమక్షంలో 104 వాహన వైద్యసేవలు అందించారు. వైద్య పరీక్షలకు వ చ్చిన వారితో డాక్టర్ మోహన్‌కృష్ణ మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాల్లో ప్రజలు చిన్నచిన్న వ్యాధులకు కూడా ఆస్పత్రులకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారనే ఉద్దేశంతో 104 వాహనం ద్వారా జ్వరం, దగ్గు, జలుబు, బీపీ, షుగర్ వంటి వ్యాధులకు వైద్యసేవలు అందించడంతో పాటు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తోందన్నారు. అనంతరం 35 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుశీల, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాతృత్వ దినోత్సవం

గంగాధరనెల్లూరు: మండలంలోని బుక్కాపట్నం గ్రామంలో మంగళవారం ఆరోగ్యవిద్యాధికారి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులకు ఆరోగ్యంపై అవగాహన, సీమంతం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భిణులకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఆశా కార్యకర్తలకు తెలియజేస్తే వెంటనే స్పందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం గర్భిణులకు అన్ని విధాలుగా సాయం అందిస్తోందన్నారు. సూపర్‌వైజర్ వరలక్ష్మి, సీహెచ్‌ఓ మౌనిక, ఏఎన్‌ఎం సరళ పాల్గొన్నారు.

జనం ఉక్కిరిబిక్కిరి..



ఏప్రిల్ నెలలో ఎండలు మండిపోతున్నాయి. ఎండవేడిమి తాళలేక జనం అల్లాడిపోతున్నారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. అడపాదడపా వర్షాలు పడుతున్నా మళ్లీ భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. పగలు ఎండలు, రాత్రి ఉక్కపోత.. ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పుడే ఎండలు ఇలా ఉంటే .. మేలో ఎండలు ఎలా ఉంటాయో.. అర్థం చేసుకోవచ్చు. వీలైనంత వరకు కుండనీరు తాగాలని, చల్లని మజ్జిగ తాగడం ద్వారా కొంత ఉపశమనం పొందవచ్చని తెలిపారు.

- మండుతున్న ఎండలు
- 40 డిగ్రీలు దాటుతున్న ఉష్ణోగ్రత
- మధ్యాహ్నం ఇళ్లకే పరిమితమవుతున్న జనం
- పాదచారుల కోసం పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు

నగరి: నియోజకవర్గంలో ప్రతి రోజు ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటుతోంది. దీంతో మధ్యాహ్నం సమయంలో ప్రజలు బయటకు కాలు పెట్టాలంటే జంకుతున్నారు. ద్విచక్రవాహనాల్లో సంచరించే వారు కన్నులు మినహాయించి ముఖం అంతా కనిపించకుండా దుస్తులు కట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. ఎండల్లో వివిధ పనుల నిమిత్తం వాహనాల్లో తిరిగే కూలీలు వాహనాలు ఆపి వాహనం కింద పడుకునే పరిస్థితి ఉంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైనే పెరగవచ్చని శాస్త్రవేత్తల గణాంకాలు తెలుపుతున్నాయి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అత్యవసర పనులు ఉంటే మినహా బయట తిరగరాదని, అలా వెళ్లాల్సి వస్తే గొడుగులు తీసుకువెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎక్కువగా తిరిగితే అనారోగ్యం బారినపడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. మరోవైపు వేసవి తాపం తీర్చే పుచ్చకాయలు, దోసకాయల విక్రయాలు, లెమన్‌సోడా, నన్నారి, సర్బత్ వ్యాపారం ఊపందుకుంది. ట్రాక్టర్‌లో కొబ్బరికాయలు తెచ్చి పలు కూడళ్ల వద్ద విక్రయిస్తుండగా వాటి కొనుగోలుకు ట్రాక్టర్ చుట్టూ జనం గుమిగూడుతున్నారు.


చావడి వద్ద చలివేంద్రం ప్రారంభిస్తున్న అయ్యప్ప భక్త సమాజం వారు

పాదచారుల కోసం చలివేంద్రాలు..

ఎండతీవ్రత ఉన్నా వివిధ పనుల నిమిత్తం బయట సంచరించే పాదచారుల కోసం పలు ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థల వారు, ఆలయ సంఘాలు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయి. నగరి చావడి ప్రాంతంలో అయ్యప్ప భక్త సమాజం వారు ఫ్రీజర్ ఉన్న చలివేంద్రం ఏర్పాటు చేశారు. చల్లని మినరల్ వాటర్ అందరికీ అందే ఏర్పాటు చేశారు. బైపాస్ కూడలిలోని ఓంశక్తి ఆలయం వద్ద ఆలయ నిర్వాహకులు ప్రతిరోజు పాదచారులకు గంజి సరఫరా చేస్తున్నారు. బస్టాండు వద్ద ఆదిపరాశక్తి ఆధ్యాత్మిక సమితి వారు చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ సరఫరా చేస్తున్నారు.


ఓంశక్తి ఆలయం వద్ద అంబలి పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి..



ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటినప్పుడు సూర్యరశ్మి మన శరీరానికి తగలడం వల్ల శరీరంలో చెమట రూపంలో నీటిశాతం కోల్పోయి, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే ప్రయత్నం చేస్తుంది. అందువల్ల ఎండలో ఉదయం 11 గంటల నుంచి సాయత్రం 4 గంటల వరకు తిరగరాదు. అవసరమైతే తలకు తువ్వాలు కట్టుకోవాలి లేదా టోపీ పెట్టుకోవాలి. నూలు లేదా కాటన్ దుస్తులు, తెల్లని దుస్తులు ధరించాలి. నీరు ఎక్కువగా తాగాలి. నీరు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు, పండ్లు తీసుకోవాలి. మద్యపానం, మాంసం, నూనె వస్తువులు ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది.

– డాక్టర్ రవిరాజు, జిల్లా టీకా అధికారి

నవరత్నాలే ప్రజల జీవనాడి


ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

- సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సీఎం జగనన్నకు రెండు కళ్లు
- మరోసారి అవకాశం కల్పించండి మరింత మంచి చేస్తాం
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

శ్రీరంగరాజపురం : సంక్షేమం, అభివృద్ధి సీఎం జగనన్నకు రెండు కళ్లు అని, నవరత్నాలు ప్రజలకు జీవనాడి లాంటివని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. మంగళవారం ఆయన తయ్యూరు సచివాలయ పరిధిలోని మెదవాడ ఎస్టీ కాలనీ, మెదవాడ, పిళ్లారికుప్పం క్రాస్, చిన్న తయ్యూరు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని, సమస్యను తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో తమకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందేవి కావని, మా సమస్యలను పట్టించుకున్న నాయకులు ఎవరూ లేరని తెలిపారు. కానీ జగనన్న సీఎం అయ్యాక వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో పథకాలను మా ఇళ్ల ముంగిటే అందించారని కొనియాడారు.

రాబంధులన్నీ ఒక్కటయ్యాయి..

వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి రాబంధులన్నీ ఒకటయ్యాయని డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆరోపించారు. టీడీపీ, జనసేన అవినీతి డబ్బులతో ప్రజలను కొనేందుకు సిద్ధమయ్యారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే జగనన్నను మరోసారి సీఎంను చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం జగనన్న రాష్ట్రవ్యాప్తంగా విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు విప్లవాత్మకమైన పథకాలు ప్రవేశ పెట్టారని, మహిళల రక్షణ కోసం దిశ చట్టం ఏర్పాటు చేసి భరోసా కల్పించారన్నారు. అనంతరం మెదవాడ ఎస్టీ కాలనీ వాసులు డిప్యూటీ సీఎంతో మాట్లాడుతూ తమకు ఇంటి స్థలాలు లేవని, రోడ్డు పక్కన పూరిగుడిసెల్లో నివసిస్తున్నామని విన్నవించారు. ఇంటి స్థలంతో పాటు తమ గ్రామానికి శ్మశానం ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఆయన ఇంటి పట్టా ఇచ్చి, ఇల్లు మంజూరు చేయాలని, శ్మశానానికి స్థలం గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అలాగే మెదవాడ గ్రామానికి నూతన బోరు, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేశారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి, స్థానిక సర్పంచులు వరదమ్మ, ఉమామహేశ్వరి, జెడ్పీటీసీ రమణ ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ సరిత, డీసీసీబీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, మండల కన్వీనర్ మణి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, నాయకులు జనార్దన్, అనంతరెడ్డి, గండు బాబు, సుధాకర్ పిళ్లై, ఆనంద్, మహేష్ తహసీల్దార్ లోకనాథ పిళ్లై, ఎంపీడీఓ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శులు జ్యోత్స్న, అమరనాథ్, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్డు పర్యటనతో సమస్యల పరిష్కారం


మాట్లాడుతున్న మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి

నగరి : వార్డుల్లో సమస్యలు పరిష్కరించేందుకు పర్యటిస్తున్నట్లు మంత్రి ఆర్‌కే రోజా సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నగరి పట్టణ పరిధిలో, టీఆర్ కండ్రిగలో వార్డు పర్యటన చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి నివాసితులను పలకరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయి ? సమస్యలు ఏవైనా ఉన్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. గత పాలనలో హామీలు ఇచ్చి ఎలా ఏమార్చారు ? ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజలకు ఎలా అండగా నిలబడుతుందో బేరీజు వేసి నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, కౌన్సిలర్ గాయత్రి, దేశమ్మ ఆలయ కమిటీ చైర్మన్ వేణుబాబు, నాయకులు శశికుమార్, రామకృష్ణ, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సామాజిక బహిరంగ తనిఖీలు


సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న ద్వామా పీడీ గంగాభవానీ

కార్వేటినగరం: ప్రతి ఒక్కరికీ పని కల్పించడమే మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం లక్ష్యమని పీడీ గంగాభవానీ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సామాజిక తనిఖీ బహిరంగ సమావేశంలో పీడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2021–22 సంవత్సరంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. మండలంలో ఆసక్తి కలిగిన వారికి ఉపాధి కల్పించడం వల్ల వలసలను నివారించవచ్చన్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది తమకు ఇచ్చిన టార్గెట్‌ను విధిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఉపాధిహామీలో భాగంగా చింతతోపు ఎస్టీకాలనీ వద్ద జరుగుతున్న సప్‌లెచైనల్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి భాగ్యలక్ష్మి, ఏపీడీ శోభన్‌బాబు, రాష్ట్ర పరిశీలకులు(ఎస్‌ఆర్పీ) రామారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ, లోకనాథనాయుడు, ఎంపీటీసీ దేశమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రానీయొద్దు

వడమాలపేట : గ్రామాలలో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్ తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరిచి, క్లోరినేషన్ చేయించాలని కోరారు. ప్రజలకు ఎండల తీవ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. పంచాయతీల్లో చెత్త నుంచి సంపద కేంద్రాల పనితీరును మెరుగు పరుచుకోవాలని కోరారు. ప్రస్తుతం ఎండలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో వడగాల్పులు అధికంగా ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పారిశుద్ధ్యం లోపించకుండా తగిన చర్యలు తీసుకుంటూ, బ్లీచింగ్ చేయించాలని తెలిపారు. ఇంటిపన్నులు 100 శాతం వసూలు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీడీఓ అరుణ, ఎస్‌డబ్ల్యూపీసీ రవికుమార్, ఈఓపీఆర్డీ చంద్రశేఖర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

నగరి : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఓ పళని మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే భారతదేశంలోని సంఘ సంస్కర్తల్లో ఒకరన్నారు. పేద రైతులు, మహిళల సమాన హక్కుల కోసం, విద్యాభ్యాసం కోసం పోరాడే వ్యక్తిగా ఆయన పేరుగాంచారన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, స్త్రీవిముక్తిపై విస్తారంగా రచనలు చేసిన రచయిత అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పూలేకి నివాళులర్పిస్తున్న ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

నగరి : మున్సిపల్ పరిధిలోని కొండచుట్టు మండపం సమీపం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకుడు క్రిస్ మాదిగ, నాయకులు జానకిరామ్, సాయికుమార్, బ్రహ్మయ్య, సుబ్రమణ్యం, దిలీప్‌కుమార్, గణేశ్, రవీంద్రబాబు మాదిగ పాల్గొన్నారు.

వడమాలపేట : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. మంగళవారం జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు జయంత్‌బాబు మాట్లాడుతూ కులవ్యవస్థ పోగొట్టడానికి ఉద్యమాలకు రూపకల్పన చేసిన వ్యక్తి అని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. రాజకీయంగా రిజర్వేషన్లకు, బీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు డేవిడ్, సంఘం సభ్యులు నాగరాజు, మునిబాబు, మస్తాన్, శ్రీను, నందయ్య, సురేష్‌రాజు,తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సంస్కర్త పూలే

పుత్తూరు రూరల్: సామాజిక సంస్కరణలకు నాంది పలికి జ్యోతిరావు పూలే మహాత్ముడు అయ్యారని మున్సిపల్ చైర్మన్ ఏ.హరి తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జ్యోతిబా పూలే 197వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రతి రాజకీయ పార్టీ పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీఎన్‌రెడ్డి, ఎంఎల్‌ఓ దిలీప్‌మొదలి, కౌన్సిలర్లు నరసింహారావు, పవన్‌కుమార్, చిట్టిబాబు, బాల సుబ్రమణ్యం, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

సమానత్వం కోసం పాటుపడిన ధీశాలి పూలే

నగరి : స్వేచ్ఛా సమానత్వం కోసం పాటుపడిన ధీశాలి పూలే అని మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్ద కాలం ముందు ఆచార వ్యవహారాలు, కుల వ్యవస్థతో కూడిన ఛాందస భావాలు తీవ్రంగా ఉండేవని, అటువంటి పరిస్థితుల్లో కాలానికి, సమాజానికి ఎదురెళ్లి సమాజంలో అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, ఐకమత్యం కోసం పాటుపడిన ధీశాలి పూలే అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రారెడ్డి, కౌన్సిలర్ ఇంద్రయ్య, డీఈ నరేష్, టీపీఓ నీరజాక్షి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం : స్థానిక బీసీ హాస్టల్‌లో బీసీ బాలుర హాస్టర్ వార్డన్ కోటేశ్వరన్ విద్యార్థులతో కలిసి మహాత్మాజ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పూలే అన్నారు.


జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ హరి


అంబేడ్కర్ విగ్రహం వద్ద పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి

ఆస్పత్రిలో వసతుల పరిశీలన


ఆక్సిజన్ కనెక్షన్ ఉన్న బెడ్లను పరిశీలిస్తున్న వైద్యాధికారి శంకర్‌నరేన్

పుత్తూరు రూరల్: కరోనా కేసులు పెరుగుతుందోన్న వార్తల నేపథ్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో కోవిడ్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. కోవిడ్ సన్నద్ధత, సౌకర్యాలపై పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ శంకర్ నరేన్ ఆస్పత్రిలో ఉన్న ఆక్సిజన్ ప్లాంటు నిర్వహణ, బెడ్ల పరిస్థితి, డాక్టర్లతో పాటు సిబ్బంది కొరత వంటి విషయాలపై స్థానిక డాక్టర్లతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆస్పత్రు ల్లో కరోనా నియంత్రణకు తగిన ఏర్పాట్లు చేయా లని జిల్లా ఉన్నతాధికారుల నుంచి తమకు ఆదేశాలు అందాయన్నారు. ఇందులో భాగంగా పుత్తూ రు ఆస్పత్రిలో గల సౌకర్యాలను పరిశీలించినట్లు తెలిపారు. ఆస్పత్రిలో 500 ఎల్‌పీఎం మెడికల్ ఆక్సిజన్ ప్లాంటు సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్లాంటు లో విద్యుత్, డీజిల్‌తోనూ ఆక్సిజన్ ఉత్పత్తి చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈ ప్లాంటు నుంచి 10 బెడ్లకు ఆక్సిజన్ పైప్‌లైన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటితో పాటు మొత్తం 30 బెడ్లు అందు బాటులో ఉన్నాయని వివరించారు. పరీక్షలు చేయ డానికి పరికరాలు, బెడ్లు, మందులు, మాత్రలు వంటి వాటిపై దృష్టి సారించినట్లు తెలిపారు.

ప్రజలు జాగ్రత్తలు పాటించాలి..

కోవిడ్ వ్యాప్తి వార్తల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ శంకర్‌నరేన్ విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక్కరూ మాస్కులను విధిగా ధరించాలని, భౌతిక దూరం పాటించాలని సూచించారు. చేతులను తరచూ శుభ్రపరుచుకోవాలని తెలిపారు. జ్వరం వచ్చి నాలుగు రోజుల పాటు తగ్గకపోతే డాక్టర్లను సంప్రదించాలని కోరారు.

వైభవంగా వసంతోత్సవాలు ప్రారంభం


పురవీధుల్లో దర్శనమిస్తున్న రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలుడు

కార్వేటినగరం: రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం వసంతోత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల, పంచాగశ్రవణం తదితర నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం వేద మంత్రాల నడుమ స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం అలంకార మండపానికి స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి పట్టువస్త్ర, సుగంధభరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఏఈఓ మోహన్, సూపరింటెండెంట్ రమేష్ బాబు, అధికారి సురేష్ కుమార్, వేదపండితులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగనన్న మాటలే ప్రజలకు భరోసా

- 'జగనన్నే మా భవిష్యత్'కు ప్రజల నుంచి అనూహ్య స్పందన
- స్వచ్ఛందంగా 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను అతికింటున్న జనం
- అడుగడుగునా విశేష స్పందన

వెదురుకుప్పం: సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటలే ప్రజలకు భరోసా, నమ్మకమని ఎంపీపీ నాగరాణి అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని మాంబేడు, పచ్చికాపల్లం, వెదురుకుప్పం, బ్రాహ్మణపల్లె, నల్లవెంగనపల్లె, జక్కిదొన, తిరుమలయ్యపల్లె, పెరుమాళ్లపల్లె, బొమ్మయ్యపల్లె గ్రామ సచివాలయాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించి లబ్ధిదారుల అభిప్రాయాలను నమోదు చేశారు. కార్యక్రమంలో గృహసారథుల మండల కన్వీనర్ బట్టే సుబ్రమణ్యం, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సీనియర్ నాయకుడు ధనుంజయరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రోశిరెడ్డి, సర్పంచ్‌లు గోవిందయ్య, శశికుమారి, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గంగాధరనెల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారని, తిరిగి జగనన్నే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని గంగాధరనెల్లూరు పంచాయతీ దిగువూరు, బీసీకాలనీ, ఎస్సీకాలనీ, ఎగవూరు గ్రామాల్లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా మద్దతు పుస్తకంలోని అయిదు ప్రశ్నలు అడిగి వారు చెప్పిన జవాబులను నమోదు చేశారు. ఇంటి యజమానులే 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను అంటించుకున్నారు. కార్యక్రమంలో గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్, వైస్ ఎంపీపీ హరిబాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, మాజీ ఎంపీటీసీ మదన్‌రామ్‌రెడ్డి, మోహన్, మదన్, జయరామ్‌ఆచారి తదితరులు పాల్గొన్నారు.


బొమ్మన్‌దొడ్లలో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న గృహసారథులు

పాలసముద్రంలో..

పాలసముద్రం : మండల పరిధిలోని తొమ్మిది గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం అట్టహాసంగా జరుగుతోంది. జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, వైస్ ఎంపీపీ పుష్ప, సర్పంచ్ అయ్యప్ప, సచివాలయ కన్వీనర్, గృహసారథులు కలసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి, కుటుంబ సభ్యుల అనుమతితో ఇంటి గోడకు స్టిక్కర్ అతికించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.


జీడీనెల్లూరు బీసీ కాలనీలో పథకాలను వివరిస్తున్న మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి


కృష్ణానగర్‌లో సంక్షేమ బుక్‌లెట్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అందరి నోటా జగనన్నే మా భవిష్యత్

పుత్తూరు రూరల్: ఇప్పుడు అందరి నోటా జగనన్నే మా భవిష్యత్ అనేమాట వినిపిస్తోందని మున్సిపల్ చైర్మన్ ఏ.హరి తెలిపారు. మంగళవారం 23వ వార్డులో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. ఈ సందర్భంగా ప్రజలు 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను సంతోషంగా తమ ఇళ్ల ముందు అతికించుకోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాడు–నేడుతో స్కూళ్లలో మౌలిక వసతులు


సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రబాబు

నింద్ర: ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు–నేడు పథకం ద్వారా ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతోందని రాష్ట్ర జేవీకే కోఆర్డినేటర్ రవిచంద్ర బాబు అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని హైస్కూల్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 47 స్కూళ్లల్లో విద్యార్థులకు ఈసారికి జగనన్న విద్యాకానుక, సామగ్రిని నిలువ చేసి పంపిణీ చేసేందుకు అనువైన ప్రాంతం నింద్ర హైస్కూల్‌ను ఎంపిక చేశామన్నారు. ఈ నెల 15 నుంచి ప్రారంభించి పాఠశాల ప్రారంభంలోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కోఆర్డినేటర్ గుణశేఖర్ రెడ్డి, ఎంఈఓ నారాయణ, ఏపీఎం చంద్రకళ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.